స్థాపితం : 1930
LONGEST LIVING NEWSPAPER IN TELUGU JOURNALISM
స్థాపకుడు : నెల్లూరు వెంకట్రామానాయుడు
జీవప్రదాత : నెల్లూరు శ్రీరామమూర్తి

జమీన్‌రైతు
పొగతోట, నెల్లూరు - 524 001.
ప్రకటనలకు
98489 66163
98489 66165
99489 95556
చందాలకు
98489 66190

# జమీన్‌రైతు

సంపుటి : 78 సంచిక 49 7-12-2007 శుక్రవారం 16 పేజీలు విడి ప్రతి : రూ. 5/-

D.R. UTTHAMA ★★★ HOTEL
Winner of EXCELLENCE AWARD 2004, 05 & 06

INDRALOK, A Banquet Hall
Nellore - 524 003. Ph: 0861 - 2317777

# "చిరు" గాలికి పార్టీలన్నీ విల విల!

చిరంజీవి రాజకీయ ఆరంగేట్రం చేయనున్నారన్న వార్త రాష్ట్ర రాజకీయాన్ని కుదిపివేస్తున్నది. చిరు గాలికి రాజకీయ పార్టీలన్నీ విల విల లాడి పోతున్నాయి. రేపేమౌతుందోనన్న భయంతో కలవరి పడిపోతున్నాయి.

చిరంజీవి రాజకీయ ప్రవేశం అదిగో పులి కథ వంటిది. గత పది పదిహేనేళ్లుగా ఆ మాట చెప్తానే ఉన్నారు. కానీ వచ్చింది లేదు. ఇప్పుడు కూడా ఆయనేమీ చెప్పలేదు. పత్రికలు, టి.వి ఛానళ్ల మాత్రం ఆగం చేస్తున్నాయి. కాసు బ్రహ్మానందరెడ్డి కుటుంబానికి చెందిన కంటి వైద్యుడు కాసు ప్రసాద్ రెడ్డి ఒక పత్రికా విలేకరితో యథాలాపంగా చేసిన వ్యాఖ్యతో మొదలైంది రచ్చ. చిరంజీవి రాజకీయాలలోకి వస్తే ఎట్లా వుంటుంది అని ఉబుసుపోకకు అడిగాడట - ఆయన. క్షణాలలో అది కార్చిచ్చు వలె వ్యాపించింది. టి.వి ఛానళ్లు అప్పటికప్పుడు దాన్ని తాజా కబురుగా ప్రసారం చేసాయి. పొద్దునకల్లా దినపత్రికల్లో అది పతాక శీర్షిక అయిపోయింది. అక్కడ నుంచి ఎవరికి తోచింది వారు మాట్లాడుతున్నారు. ఎవరికి నచ్చిన కథనాలను వారు ప్రచారంలో పెడుతున్నారు. మూడు రోజులుగా రాష్ట్రంలో మరొక చర్చకు అవకాశం లేకుండా ఈ రచ్చ తారాస్థాయికి చేరిపోయింది.

ఇంతకూ చింరంజీవి నిజంగానే రాజకీయ బురదలోకి కాళ్లు పెడతాడా అన్నది బిలియన్ డాలర్ల ప్రశ్న. దానికి సమాధానం చెప్పగల్గింది ఆయన ఒక్కడే. కానీ ఆయన పెదవి దాటి మాట బయటకు రావడం లేదు. ఒక రకంగా చెప్పాలంటే, తన ప్రమేయం ఏమీ లేకుండానే తాను రాజకీయ తీర్థం సేవించక తప్పని పరిస్థితి ఎదుర్కొంటున్నాడు చిరంజీవి. రాజకీయాలలోకి వస్తే ఎట్లా వుంటుంది అని చాలాకాలం నుంచి ఆరాతీస్తున్నా, దానిపై ఒక నిర్ణయానికి మాత్రం రాలేదని ఆంతరంగికులు చెప్తారు. ఇప్పుడు పత్రికలలో ఇంత ప్రచారం జరిగి పోయిన తర్వాత, ఏదో ఒక నిర్ణయం తీసుకోక తప్పదం లేదు. ఇంకా సాచేటు ధోరణి ప్రదర్శిస్తే, రేపు నిజంగా రాజకీయ ప్రవేశం చేసినా, జనం నమ్మకుండా పోయే ప్రమాదం వుందని భయపడుతున్నాడట. కుటుంబ సభ్యులు, మరీ ముఖ్యంగా ఆయన సోదరుడు, సినీ నటుడు పవన్‌కళ్యాణ్ ఈ వాదనతోనే ఆయనపై వత్తిడి తెస్తున్నారట. రాజకీయాలు కావాలో, వద్దో తేల్చుకుని తీరాలన్న పరిస్థితి కల్పించాయి పత్రికలు.

చిరంజీవి వస్తే మాత్రం రాష్ట్ర రాజకీయ స్వరూపం సమూల మార్పుకు గురౌతుందన్నది ఎవరూ కాదనలేని నిజం. ఆయన అభిమానుల సంఖ్య కోట్లలో వుంది. ఏ ఊరికి పోయినా, పిలవకుండానే లక్షల సంఖ్యలో జనం వస్తారు. ఆయన చేయి వూపితే కేరింతలు కొడతారు; మాట్లాడిన ప్రతి మాటకూ చప్పట్లతో మారు మ్రోగిస్తారు. అంత జనాకర్షణ, సమ్మోహనా శక్తి రాష్ట్ర రాజకీయాలలో కానీ, సినీ రంగంలో కానీ మరేవరికీ లేవు. అందువల్లనే ఆయన్ను చూస్తే రాజకీయ పార్టీలకు వెన్నులో చలి.

ఆయన్ను రాజకీయాలలోకి దిం



పాలన్న ప్రయత్నం చాలా మంది, చాలా రకాలుగా, చాలా కాలం నుంచి చేస్తూనే వున్నారు. ఇటీవల వామపక్షాలు కూడా అందుకు పూనుకున్నాయి. సిపిఎం, సిపిఐ రాష్ట్ర నేతలు బి.వి రాఘవులు, నారాయణ నేరుగా ఆయన ఇంటికి వెళ్ళి బ్రతిమలాడి వచ్చారు. అవి రెండూ రాజకీయ పరాన్న జీవుల వంటి పార్టీలు. సొంతంగా పోటీ చేస్తే ఒకటి రెండు స్థానాలు కూడా గెల్చుకోలేరు. ఎవరో ఒకరితో జట్టు కడితేనే పదవీ యోగం. కాంగ్రెస్‌తో చెలిమి చట్టుబండలయ్యింది. టిడిపి ఆశ్రయం కోరదామంటే, జనం ఈసడించుకుంటారేమో అనే శంక. చిరంజీవి వంటి వారు ముందుకొస్తే, ఆ కొమ్మకు తీగ వలె అల్లుకపోదామన్నది ఆశ. ఉత్తరప్రదేశ్

తొరవ 14వ పేజీలో

## నెల్లూరులో ఎవరు?

చిరంజీవి పార్టీ పెడితే నెల్లూరు జిల్లా నుంచి అటు గోడదూకే పిల్లులు ఏవి అన్నది కూడా చర్చే. కాంగ్రెస్, టిడిపిలు రెండింటి నుంచి కప్పదాట్లు వుంటాయని అంచనా. ఎమ్మెల్యేల స్థాయిలో అంత సాహసం చేసే వారు కాంగ్రెస్‌లో ఎవరూ కనపడడం లేదు. ఒకటి రెండు పేర్లు వినపడుతున్నా అది వారిని వుడికించడానికి పని గట్టుకొని చేసే కొంటె ప్రయత్నం తప్ప, నిజం కాక పోవచ్చు. టిడిపి నుంచి మాత్రం ఒక సీనియర్ నేత పేరు బలంగా వినపడుతున్నది. తండ్రి అడుగుజాడల్లో నడవాలనే కోరిక కారణమేమో తెలియదు. దిగువ స్థాయిలో మాత్రం చాలా మంది వుర వుర లాడుతున్నారు. ఎమ్మెల్యేలు కావాలన్న కోరిక వుంది; కాంగ్రెస్, టిడిపిలలో ఎప్పటికీ టిక్కెట్ అవకాశం రాదు అనే నిరాశతో వున్న వారికంతా చిరంజీవి పెద్ద దిక్కుగా కనపడుతున్నాడు.

## ఎవరికి ఎంత నష్టం!

చిరంజీవి వస్తే ఏ పార్టీకి ఎంత నష్టం అన్న లెక్కలు జోరుగా సాగుతున్నాయి. అయితే లాభం కానీ, నష్టం కానీ రాష్ట్రం మొత్తం మీద ఒకే రకంగా వుండే పరిస్థితి కనిపించడం లేదు. జిల్లాకు, జిల్లాకు మధ్య తేడాలు కనిపిస్తున్నాయి. కోస్తా జిల్లాలలో కాపునాడు చిరంజీవితో కదలిపోతే కాంగ్రెస్ తీవ్రంగా నష్టపోతుంది. అదే రాయలసీమలో జరిగితే టిడిపికి గండి పడుతుంది. తెలంగాణాలో పరిస్థితి ప్రత్యేక తెలంగాణా మీద ఏ పార్టీ నిర్ణయం ఎట్లా వుంటుంది అనే దానిపై మాత్రమే ఆధారపడి వుంటుంది.

స్థాపితం: 1949 ఫోన్: 2329622
కళ్యాణ శుభకార్యములకు విచ్చేయండి!
కంచి, ధర్మవరం, వెంకటగిరి మరియు ఫ్యాన్సీ చీరలు సరసమైన ధరలకు...
మోహిని స్టోర్స్
ట్రంక్‌రోడ్డు - నెల్లూరు.



ఏ దేశ మేగినా ఎంతెత్తు కెదిగినా
జన్మభూమిని, 'జమీన్‌రైతు'ను
మరవక పోవడం
నెల్లూరీయుల సాంప్రదాయం

పాఠకులకు ప్రత్యేక కానుక

దెబ్బయ్ తొమ్మిదేళ్లుగా 'జమీన్‌రైతు'ను తమ అభిమాన పత్రికగా ఆదరిస్తున్న పాఠకులకు ఈ కొత్త సంవత్సరంలో కొంగ్రొత్త కానుకగా "సమయ్" అలారం టైమ్ పీస్ అందిస్తున్నాము.
1-12-2007 నుండి 31-3-2008 మధ్య
సంవత్సర చందా చెల్లించిన వారందరికీ ఈ కానుక అందుతుంది!

సంవత్సర చందా రూ.200

చందా చెల్లించిన వెంటనే రశీదుతో పాటు కానుక అడిగి తీసుకోండి. ఇతర ప్రాంతాల నుంచి ఎం.ఓ. లేదా డి.డి. (చెక్కులు స్వీకరించబడవు) ద్వారా చందా పంపేవారు స్కీమ్ కాలపరిమితి ముగిసేలోగా మా కార్యాలయానికి వచ్చి కానుక స్వీకరించాలి. కానుకను పోస్టులో పంపడం సాధ్యం కాదు.

జమీన్‌రైతు
వెంకటరమణ హోటల్ మిద్దెపైన, పొగతోట, నెల్లూరు - 524 001. ఫోన్: 0861-2327354

సాహసోపేత వార్తా చిత్రిక - జమీన్‌రైతు వారపత్రిక

## సెల్‌ఫోన్లలో నానా చండాలం

సాంకేతికంగా దేశం అభివృద్ధి చెందేకొద్దీ దాన్ని సక్రమమార్గంలో వినియోగించుకోవడంతో పాటు పెడదోవ పట్టేవారు అంతకంతకు ఎక్కువవుతున్నారు. ఇంటర్నెట్, సిడిలను వినియోగించి అసభ్యకర చిత్రాలను, బ్లూ ఫిల్మ్‌లను చూడటం ఎక్కువయ్యింది. చిన్న పిల్లలు సైతం కంప్యూటర్ ముందు కూర్చొని బూతు సినిమాలు, చిత్రాలను నెట్‌లో చూడటం జరుగుతుంది. ఈ

### బుచ్చిలో ఇదో వ్యాపారం

జాడ్యం ఇప్పుడు బుచ్చిరెడ్డిపాళెం ప్రాంతంలో కొత్త పుంతలు తొక్కుతుంది. గతంలో నీలి చిత్రాల క్యాసెట్లు, సిడిలు విచ్చలవిడిగా ఈ ప్రాంతంలో అమ్మకాలు సాగించేవారు కొందరు వ్యాపారులు. బుచ్చి కేంద్రంగా చేసుకొని వ్యభిచారం విచ్చలవిడిగా సాగుతుండేది. ఇతర ప్రాంతాల నుంచి యువతులను తీసుకొని వచ్చి గుట్టుచప్పుడు కాకుండా

తొరవ 14వ పేజీలో



జిల్లా గ్రంథాలయ సంస్థకు జడ్పీ చైర్మన్ గోవర్ధన్‌రెడ్డి స్వంత నిధులతో అందజేసిన జెరాక్స్ మిషన్‌ను ప్రారంభిస్తున్న కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి. ప్రక్కన గ్రంథాలయ సంస్థ చైర్మన్ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, పాలకవర్గ సభ్యుడు ఉడతా వెంకట్రావ్ యాదవ్.

## ఉపాధి హామి విఫలం

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదలకు ఉపాధి కల్పించే లక్ష్యంతో ఉపాధిహామీ పథకాన్ని ప్రవేశ పెట్టింది. అధికారుల అలసత్వం, సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా ప్రభుత్వ ఆశయం నీరుగారిపోయే పరిస్థితి నెలకొంది. గతంలో తెలుగుదేశం ప్రభుత్వం జన్మభూమి పథకాన్ని ప్రవేశపెట్టి రోడ్ల నిర్మాణం, కాల్వల పూడికతీత తదితర పనులను జరిపించింది. దేశం పార్టీ

### ఉదాత్త పథకం వృధా

కార్యకర్తలు ఈ పథకం ద్వారా బాగా లబ్దిపొందారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉపాధిహామీ పథకం జన్మభూమి పథకానికి నకలుగా అనుకొన్నా ఆచరణలో మాత్రం విఫలమైంది. ఒక్కో మండలానికి ప్రత్యేక అధికారిని నియమించి ఈ పథకం కింద పనులను వేగిరం చేసినా ప్రభుత్వ సిబ్బంది అలసత్వం కారణంగా ఈ

తొరవ 14వ పేజీలో

# బుచ్చి ట్రాఫిక్‌కు బ్రేకులు!

బుచ్చిరెడ్డిపాళెంలో వాహనాలు నడపాలంటే జనానికి పిచ్చి పడుతుంది. నిముష నిముషానికి ట్రాఫిక్‌జామ్ అవుతుండడంతో వాహనాలు నడిపే వారికి విసుగు పుడుతున్నది. ట్రాఫిక్ విపరీతంగా పెరిగిపోవడం, ముంబాయి రోడ్డు నిర్మాణంలో వుండడంతో ఎక్కడికక్కడ వాహనాలు పద్మవ్యూహంలో చిక్కుకొన్నట్లు నిలబడి పోతున్నాయి. రోడ్డు నిర్మాణం కారణంగా ట్రాఫిక్ అంతా ఒక వైపే నడుస్తుండడంతో ట్రాఫిక్ సమస్యలతో ప్రజలు అల్లాడి పోతున్నారు. దీనికి తోడు రోడ్డు మీద

### జనం బాధ వర్ణనాతీతం

దుమ్ముధూళి ప్రయాణీకులను ఇబ్బంది పెడుతున్నాయి. ఒక కానిస్టేబుల్, ఒక హోంగార్డ్ ట్రాఫిక్‌ను చక్కదిద్దేందుకు విధులు నిర్వహిస్తున్నా వారికి అలివి కానంతగా రద్దీ ఏర్పడుతున్నది. ఆటో నడిపేవాళ్లు ఇష్టం వచ్చినట్లు ఎక్కడ పడితే అక్కడ అడ్డదిడ్డంగా ఆటోలను నిలిపి వేస్తుండడం, వాహనాలను సక్రమంగా పార్కు చేయకపోవడంతో ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుంది. బుచ్చి మీదుగా ప్రయాణం అంటేనే వాహనాలు నడిపే వారు హడలిపోయే పరిస్థితి తలెత్తింది. ఎక్కువ మంది పోలీసులను ట్రాఫిక్ నియంత్రణకు కేటాయిస్తే కొంతమేరైనా పరిస్థితి చక్కబడుతుంది.



మద్రాస్ మియాట్ హాస్పిటల్ డాక్టర్లచే నెల్లూరు కస్తూరిబా ఆర్థోపెడిక్ హాస్పిటల్‌లో ఏర్పాటైన ఉచిత వైద్య శిబిరంలో ఎమ్మెల్యే వివేకానందరెడ్డి, డాక్టర్ వెంకటేష్ తదితరులున్నారు.



బిసిల నాయకుడు జ్యోతిరావు పూలే వర్ధంతి సభలో చిత్రపటానికి నివాళులర్పిస్తున్న రఘురామ్, బాలసుధాకర్, వెంకట్రావ్, బి.శ్రీనివాసులు, ఏసు నాయుడు, సాయిరాం, సురేంద్రబాబు, సుకుమార్ తదితరులు

## ఉదయగిరి బ్యాంకుల్లో కిట కిట

పొదుపు మహిళలకు ప్రభుత్వం ఇబ్బడిముబ్బడిగా రుణాలు ఇస్తుండడంతో ఏ బ్యాంకులను చూసినా మహిళలతో కిటకిట లాడుతున్నాయి. గతంలో పదిమంది సభ్యులున్న పొదుపు సంఘానికి 50 వేలు ఇచ్చేవారు. ఎన్నికలు ఏడాదికాలం వుండడంతో ప్రభుత్వం ఈ మొత్తాన్ని ఒక్కసారిగా నాలుగు లక్షల రూపాయల వరకు తక్కువ వడ్డీకి రుణాలు మంజూరు చేస్తున్నాయి. పొదుపు మహిళా సంఘాలకు సీనియా

### పొదుపు మహిళలతో సందడే సందడి

రిటీని బట్టి పొదుపు మొత్తానికి నాలుగింతలు అదనంగా ప్రభుత్వం రుణ సదుపాయం అందిస్తుంది. దీంతో ఒక్కో గ్రూపులో సభ్యులకు యాభైవేల రూపాయల వరకు అందుతాయి. ఇంత పెద్ద మొత్తంలో రుణాలు పొందుతున్న మహిళలు తిరిగి ఆ సొమ్మును ఏవిధంగా బ్యాంకులకు జమ చేస్తారో అన్న విషయం గురించి ఎవరూ పట్టించుకోవడం లేదు. ఉదయగిరి ప్రాంతంలో సిండికేట్ బ్యాంకు, స్టేట్ బ్యాంకు, బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకుల్లో ఎప్పుడు చూసినా మహిళలు బారులు తీరి కనిపిస్తున్నారు.



గూనా యానాదిరెడ్డి కుమారుడు, బెంగుళూరులో నిగమ డెవలపర్స్ నిర్వాహకుడు జి.సురేంద్రరెడ్డి, సాహితిల వివాహం నవంబర్ 25తేది నెల్లూరు కస్తూరిదేవి స్కూల్ ఆవరణలో ఘనంగా జరిగింది.

## కావలి ఆర్డీఓ ఆఫీసు ఎవరి కోసం?

ప్రజలకు అందుబాటులో వుండాల్సిన అధికారి తన కార్యాలయం గేటు మూసి వేసుకొని వుండటం కావలిలో చర్చనీయాంశమైంది. కావలి ఆర్‌డిఓ, డివిజనల్ మేజిస్ట్రేటు కార్యాలయంలోకి పశువులు వస్తున్నాయన్న నెపంతో మెయిన్ గేటు వద్ద గుంటత్రవ్వి ఇనుప పైపులు వేశారు. దీనికోసం గేటు మూసారు. పని పూర్తయినా మూసిన గేటు తిరిగి తెరవలేదు. దీంతో కార్యాలయానికి వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలు కంపచెట్లు దాటుకొని నానా అవస్థలు పడి ఆఫీసులోకి పోవాల్సి వస్తుంది. ఆర్‌డిఓ ఇప్పటికైనా ప్రజల బాధలను అర్థం చేసుకొని మూసివేసిన

### జనం రాకుండా మూసిన గేట్లు

గేటును తిరిగి తెరిపించాల్సిన అవసరం ఎంతైనా వుంది.

## కృష్ణాపట్నంలో ఎకరా 7.70లక్షలు

కృష్ణాపట్నం గ్రామంలో పేదల నుంచి అల్ట్రామెగా విద్యుత్ ప్రాజెక్టుకు సేకరించిన భూములకు ఎకరానికి 7.70లక్షల రూపాయలు పరిహారం

తొరవ 14వ పేజీలో



సైన్స్‌ఫేరా... భజన కార్యక్రమమా?

# వివేకా భజనలో మంత్రులు

నవంబర్ 28వ తేదీ నెల్లూరులో ఏర్పాటైన పలు కార్యక్రమాల్లో ప్రాథమిక విద్యా శాఖమంత్రి దామోదర రాజ సింహ, వెనుకబడిన తరగతుల శాఖ మంత్రి ముకేష్ గౌడ్ పాల్గొన్నారు. మంత్రులు మొదట వీఆర్ హైస్కూల్‌లో సైన్స్ ఫేర్‌ను ప్రారంభించారు. ఈ సభలో రాష్ట్రమంత్రులు ఏమి సందేశమిస్తారోనని జిల్లా వ్యాప్తంగా తరలివచ్చిన టీచర్లు, విద్యార్థులు వారి మాటలు విని ఒక్కసారిగా ఖంగుతిన్నారు. ఇద్దరు మంత్రులు అయ్యప్పస్వామి మాల ధారణలో వుండి కూడా నెల్లూరు ఎమ్మెల్యే వివేకా భజనకు మళ్లుకొన్నారు. 'మా అన్న వివేకన్న పిలిస్తే మేమొచ్చాం..... అన్నకు చాలా థ్యాంక్స్... అన్నలాంటి వాడు ఏ ప్రాంతంలో పుట్టినా ఆ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని' చెబుతుండేసరికి వివేకా అసలు స్వరూపం తెలిసిన నెల్లూరీయులు ముసిముసినవ్వులు రువ్వారు. విద్యా మంత్రి నిస్సిగ్గుగా ప్రైవేట్ విద్యా సంస్థల నిర్వాహకులను పొగడడం సభికులను ఆశ్చర్యపరిచింది. జడ్పీచైర్మెన్ కాకాణి గోవర్ధన్‌రెడ్డి జిల్లా పరిషత్ హైస్కూళ్లలో ప్రయోగశాల నిమిత్తం 50వేలు విడుదల చేస్తే బాగుంటుదని సభాముఖంగా కోరినా మంత్రులు స్పందించనే లేదు.

# క్షయాస్పత్రిని మాయం చేస్తారట!

నెల్లూరు పొదలకూరురోడ్డులో 50 ఏళ్ల క్రితం వదాన్యులు ఎంతో కష్టపడి మూడు జిల్లాల ప్రజల సంక్షేమార్థం నిర్మించిన క్షయాసుపత్రిని రాజకీయ నాయకులు, అధికారులు కలసి మాయం చేయ సంకల్పించారు. 1వ తేదీ సమాచార మంత్రి రామనారాయణరెడ్డి, జడ్పీచైర్మెన్ గోవర్ధన్‌రెడ్డి, కలెక్టర్ రవిచంద్ర వెళ్లి క్షయాసుపత్రిని పడగొట్టి జడ్పీ కార్యాలయం, ఇతర ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణానికి గీసిన స్కెచ్‌లు పరిశీలించి వచ్చారు. క్షయాసుపత్రి సాధన, నిర్మాణానికి ఆ రోజుల్లో పెద్దలు పడినపాట్లు వర్ణనాతీతం. చిత్తూరు, కడప, నెల్లూరు జిల్లాలకు చెందిన పేద క్షయరోగులు చికిత్స పొందను 250 పడకలతో ఈ ఆస్పత్రి ఏర్పాటయ్యింది. 10 మంది డాక్టర్లు, 30 మంది నర్సులు, 40 మంది నాల్గవ తరగతి ఉద్యోగులు ఇక్కడ పనిచేస్తున్నారు. 120 మంది రోగులు నిత్యం ఇక్కడకు వస్తుంటారు. ఇప్పటికే క్షయాసుపత్రిలో కొంత స్థలాన్ని విద్యుత్ సబ్ స్టేషన్, డిఇఓ ఆఫీసు మింగేసాయి. మిగతా స్థలంలో జడ్పీ ఆఫీసు కట్టి ఇంకా మిగిలింది స్పిన్నింగ్ మిల్ స్థలాన్ని కొట్టేసినట్లు చౌకగా కొట్టేయాలని కొందరు నాయకులు తలపోస్తున్నట్లు తెలిసింది. కలెక్టర్ బంగళా



50ఏళ్ల నాటి నెల్లూరు క్షయాస్పత్రి భవన సముదాయం.

ఎదురు, ఎస్పీ బంగళా ప్రక్కన క్షయాసుపత్రి వుండడం ఉన్నతాధికారులకు నచ్చడం లేదు. క్షయాసుపత్రిని ఖాళీగా వున్న పెద్దాసుపత్రిలో ఒక వార్డుకు తరలిస్తారట. నెల్లూరులో ప్రభుత్వ మెడికల్ కాలేజి స్థాపన, ఇంకొన్ని కొత్త వైద్య ఆరోగ్య యూనిట్లు సాధించాల్సింది పోయి బాగా వున్న వాటిని మూసివేయడం ఏమిటో? అధికార పార్టీ నేతలు, అధికారులు తలచారు కాబట్టి ఇక క్షయాసుపత్రి మాయం కావడం ఖాయం!

# తస్లీమాబాను కేసుకు సమాధి

కావలిలో మూడేళ్ల క్రితం జరిగిన మైనర్ బాలిక తస్లీమాబాను అత్యాచారం, హత్యోదంతం కేసును సిబిసిఐడి పోలీసులు సమాధి కట్టేశారు. తస్లీమా బానుపై అకృత్య వ్యవహారం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. అసెంబ్లీలో చర్చ కూడా జరిగింది. అంతిమంగా బాధితురాలి కుటుంబీకులకు న్యాయమే జరగలేదు. 2003 మే 12వ తేదీ సాయంత్రం స్నేహితురాలి ఫోన్ పిలుపుతో బయటకువెళ్లిన తస్లీమా, 13వ తేదీ రైలు పట్టాలపై వివస్త్రగా శవమై కనిపించింది. రైల్వే పోలీసులు ఈ కేసును ప్రాథమిక దర్యాప్తు చేయకుండానే ఆత్మహత్యగా నిర్ధారించి కేసు ఫైల్ మూసేశారు. ఆత్మహత్య చేసుకొంటే శరీరం నుజ్జునుజ్జు కావాలి కదా అని స్థానికులు సందేహాలు వ్యక్తం చేయడం, ప్రజా సంఘాలు ఉద్యమించడంతో నెల్లూరులో ఖననం చేసిన తస్లీమా శవాన్ని వెలికి తీశారు. తిరుపతి నుంచి వచ్చిన ప్రత్యేక వైద్య బృందం పోస్టుమార్టం చేసి ఆమెపై అత్యాచారం చేసి ఆ తర్వాత చంపేశారని నిర్ధారించారు. దీంతో ఈ కేసును ప్రభుత్వం సిబిసిఐడికి అప్పగిం



తొరవ 14వ పేజీలో

# ఘరానా మహిళాచోరులు

దొంగల్లో మహిళా దొంగల తీరు వేరని చీరాలకు చెందిన మహిళలు నెల్లూరులో చేసిన దొంగతనాన్ని ప్రత్యేకంగా చెప్పుకోవాలి. చీరాలకు చెందిన కొంతమంది మహిళలు సంపన్న కుటుంబీకులుగా కట్టుబొట్టు బెట్టుతో నెల్లూరు రామ్మూర్తినగర్‌లోని ప్రముఖ చీరల షాపుకు వచ్చి ఖరీదైన పట్టు చీరలు కావాలని అడిగారు. మెడనిండా బంగారం, మంచి బట్టలు ధరించి వుండడంతో మంచి బేరం వచ్చిందన్న ఆశతో షాపు యజమాని 25వేల నుంచి 30వేల రూపాయల వరకు విలువ చేసే చీరలను వీరికి చూపనారంభించాడు. చీరలను పరిశీలించే క్రమంలో భాగంగా ఇద్దరు మహిళలు చీరనంతా విప్పదీసి పట్టుకొని చూడనారంభించారు. సందెట్లో సడేమియాగా మిగతా మహిళలు టేబుల్ మీదనున్న విలువైన చీరలు ఒంట్లో దోపేశారు. చీరను దించాక కొందరు మహిళలు ఫోన్లో మాట్లాడి వస్తామని బయటకు కదిలారు. వీరు కదలిన

**లక్షల విలువ చేసే చీరలు దోచారు**

కాసేపటికి చీరలు పరిశీలిస్తున్న వారు నచ్చలేదని బయటకు బయలుదేరుతుండగా టేబుల్ మీద వేసిన చీరలు తగ్గడంతో షాపు యజమాని వారిని ఆపారు. తొలుత దబాయించిన ఈ మహిళాచోరులు పోలీసుల రంగప్రవేశంతో నోరు మూసారు. షాపు యజమాని లక్షా 75వేల రూపాయల చీరలు నొక్కేశారని చెబుతుంటే దొంగలు మాత్రం 40వేల రూపాయల చీరలే పట్టుకెళ్లామంటున్నారు. ఈ వ్యవహారమై బాలాజీనగర్ పోలీస్ స్టేషన్‌లో పంచాయితీ జరుగుతుంది. పోలీసులు కొన్ని చీరలు నొక్కేసి షాపు యజమానిని ఇచ్చిన చీరలతో సరిపెట్టుకోమంటున్నారట. స్టూవర్ట్‌పురం దొంగలను మించి పోయారు ఇక్కడి పోలీసులు. గతంలో ఇక్కడ పనిచేసిన ఎస్ఐలు, కానిస్టేబుళ్లను ప్రవేటు పంచాయితీ మూలంగా సస్పెండ్ చేసినా వీరికి బుద్ధి రావడం లేదు. నెల్లూరు పోలీసులకు మానసిక శాస్త్ర వేత్తలతో చికిత్స చేయిస్తే గానీ వీరి మతులు మారవు.




మరణం 7-12-1994
శ్రీ మల్లు నరసారెడ్డి గారు.
తిప్పవరప్పాడు గ్రామం, గూడూరు మండలం.

13వ వర్ధంతి

మా అభివృద్ధికి కారకులు, మా ఇంటి దీపం, మానవత్వానికి ప్రతి రూపమైన
శ్రీ మల్లు నరసారెడ్డి గారి
13వ వర్ధంతి సందర్భంగా వారిని స్మరించుకుంటూ...

తమ్ముడు
మల్లు రామిరెడ్డి

తమ్ముని కుమారుడు
మల్లు రాధాకృష్ణారెడ్డి

కుమారుడు
మల్లు విజయకుమార్‌రెడ్డి
మండల ప్రెసిడెంట్, గూడూరు, సెల్ : 94401 68366

మనుమలు - మనుమరాళ్ళు
మల్లు అపర్ణ, మల్లు సువర్ణ, మల్లు నీలిమ, బలరాం, అభిరాం, నిఖిల్, నిఖిత

## తండ్రి చాటు తనయ



ఒక ప్రముఖ నటుని కుమార్తెగా సినిమా ప్రపంచంలోకి రావడం సోనమ్ కపూర్‌కు సమస్యగా మారినట్లు కనిపిస్తోంది. ఆమె నటించిన 'సావరియా' చిత్రానికి విడుదలకు ముందు విపరీతమైన క్రేజ్ వచ్చినప్పటికీ అది అంతంత మాత్రంగానే ఆడుతుంది. చిత్రం జనాభిమానం పొందలేక పోయినా హీరోయిన్‌గా ఆమెకు మాత్రం మంచి మార్కులే పడ్డాయి. సోనమ్ తన తర్వాత చిత్రంలో ఎటువంటి పాత్రను ధరించాలనే సమస్య వచ్చింది. సావరియాలో ఎక్స్‌పోజింగ్ అనేది లేకుండా క్యూట్‌గా వుండటం బాగున్నా, బాలీవుడ్ హీరోయిన్ అంటే కురచ దుస్తులు తప్పవు కదా. అలాగని అన్నీ సావరియా టైపు క్యారక్టర్లే రావు. హీరోయిన్‌గా మిగతావారితో పోటీ పడాలంటే చాలా జిమ్మిక్కులు చేయాల్సి వుంటుంది. అయితే ఈ విషయాలన్నీ తన తండ్రే చూసుకుంటాడని సోనమ్ చెబుతుంది. అప్పుడే ఆమెతో సినిమా తీసేందుకు 'ఓంకార' ఫేమ్ విశాల్ భరద్వాజ్ సన్నాహాలు చేస్తున్నాడు. తన తండ్రికి ముందుగా నచ్చితేనే ఏ పాత్రైనా చేస్తానని అంటున్న సోనమ్‌కు పుకార్లంటే అసలు నచ్చదట. మరి బాలీవుడ్ అంతా ఇవే ఎక్కువ కదా? సోనమ్ వీటినెలా తట్టుకొంటుందో వేచి చూడక తప్పదు.

## ఆత్మవిశ్వాసంతో ముందుకు...



తెలుగులో ఒకే ఒక చిత్రం 'అతిథి'లో నటించినా హీరోయిన్ అమృతారావుకు మంచి గుర్తింపు వచ్చింది. బెంగుళూరుకు చెందిన అమృతారావు బాలీవుడ్‌లో నిలదొక్కుకోను నాలుగేళ్లు కష్టపడాల్సి వచ్చింది. ఈ విషయమై ఆమె మాట్లాడుతూ నిజమే కెరీర్ ప్రారంభంలో అన్నీ ఒడిదుడుకులే. విజయం సాధించడం ఆలస్యమయ్యింది. నాలుగేళ్లపాటు శ్రమిస్తే వివాహ్‌తో గుర్తింపు వచ్చింది. నాకు తెలుసు ఏదో ఒక రోజు నేనీ విజయశిఖరాలధిరోహిస్తానని.... ఆ నమ్మకమే నన్నీస్థితికి తీసుకొచ్చింది. మన దగ్గర ప్రతిభ వుంటే తప్పకుండా ఏదో ఒక రోజు చిత్రసీమలో విజయం సాధించగలం. ఇందుకు సహనం... ఆత్మవిశ్వాసం అవసరమంది. నటనకు ఫలానా తరహా పాత్రలే అని పరిమితులేవీ లేవు. అందంగా, సొగసు లొలికిస్తూ కనిపిస్తాను. అయితే బికినీల్లో మాత్రం దర్శనమివ్వనంటుంది. చూద్దాం ఈ మాటలపై ఎన్ని రోజులు నిలబడుతుందో?

## ఇబ్బంది పెట్టను



ఐటంగర్ల్‌గా ముమైత్‌ఖాన్‌కు తెలుగు సినిమా పరిశ్రమలో మంచి క్రేజుంది. కానీ ఇప్పటికే రెండు చిత్రాల్లో మెయిన్ రోల్ పోషించిన ఆమెను హీరోయిన్ కావాలనుకుంటున్నారా అని అడిగాను. దీనికి సమాధానంగా అబ్బే.... అలాంటిదేం లేదు. మైసమ్మ, మంగతాయారు టిఫిన్ సెంటర్ హీరోయిన్ ఓరియంటెడ్ కథలు. అంత మాత్రాన లేడీ హీరోని అవుదామని కాదు. కథలు అలా వచ్చాయంతే. నాకొస్తున్న పేరు చూసి ఓర్వలేని వాళ్లు నేను చెప్పిన టైమ్‌కు షూటింగ్‌కు రావట్లేదనీ, అధిక పారితోషికాన్ని డిమాండ్ చేస్తున్నానని ప్రచారం చేస్తున్నారు. నా దర్శక, నిర్మాతల్ని.. డాన్స్‌మాస్టర్లనూ అడగండి. వాళ్లేం చెబుతారో వినండి. నేను ఇబ్బందులు పెడుతుంటే నా కెందుకిన్ని అవకాశాలొస్తాయండీ అని చెప్పింది. పెళ్లెప్పుడు అంటే.... ఇంకా టైమ్ వుంది. ఇప్పుడు నాది ఒకటే ధ్యాస.... పనీ పనీ పని. ఇంకే వ్యాపకాల్లేవంది.

## గుర్తింపు కష్టం...



బెంగాలీ భామ బిపాసబసు 'జిస్మ్' చిత్రానికి ముందు ఎన్ని చిత్రాల్లో నటించినా గుర్తింపు మాత్రం రాలేదు. తెలుగులో మహేష్‌బాబు సరసన 'టక్కరిదొంగ' లోనూ బిపాస కనిపించింది. మహేష్ భట్ తీసిన జిస్మ్‌లో బిపాస ఒలికించిన శృంగారరసంలో ప్రేక్షకులు తడిసి ముద్దయ్యారు. బ్రిటీష్ ఏసియన్ న్యూస్ సంస్థ మాత్రం బిపాసలోని శృంగార తారను ఇన్నాళ్లకుగానీ చూడలేదు. ఇటీవల ఆ సంస్థ నిర్వహించిన సర్వేలో ఆసియా ఖండంలోనే సెక్సీయెస్ట్ ఉమెన్‌గా బిపాస ఎంపికైంది. ఆమెతో మన బాలీవుడ్ తారలు ఐశ్వర్యరాయ్, మల్లికా శెరావత్ లాంటి వాళ్లు గట్టిగా పోటీపడ్డారు. కానీ ఈ బ్లాక్ బ్యూటీ ముందువాళ్లు నిలబడలేక పోయారు. ఈ వార్త ఆమెకు ఎంతో సంతోషాన్ని కల్గించింది. ఈ విషయమై బిపాస మాట్లాడుతూ చూశారా? గుర్తింపు ఎంత కష్టమోనని చెప్పింది. తన ప్రియుడు జాన్ అబ్రహామ్‌తో కలసి నటించిన 'గోల్' చిత్రం విజయవంతమైతే ఇంకా సంతోషపడతానంటుంది బిపాస.

## ప్రీతి పెళ్లి బాజ



ప్రేమంటేఇదేరా చిత్రంలో వెంకటేష్ సరసన నటించిన సొట్ట బుగ్గల సుందరి ప్రీతిజింటా. ఆ తర్వాత బాలీవుడ్‌లో బిజీ అయిన విషయం అందరికీ తెలిసిందే. అక్కడ నిర్మాత నెస్‌వాడియాతో చెట్టాపట్టాలేసుకొని ప్రపంచమంతా తిరిగిన సుందరి ఈ మధ్య ఏమైందో ఏమో తెలియదు కానీ అతనితో మాట్లాడ్డం మానేసింది. నెస్‌వాడియాతో భవిష్యత్తులో కలిసే ప్రసక్తే లేదని ఖరాఖండిగా చెబుతోంది. ఎలాగూ బాయ్‌ఫ్రెండ్‌కు గుడ్‌బై చెప్పేయడంతో కుటుంబ సభ్యులు పెళ్లి ప్రస్తావన తెచ్చారట. దీంతో అమ్మానాన్నల ఇష్టప్రకారమే పెళ్లి చేసుకొంటానంటుంది. అయితే అదే పనిగా పెళ్లెప్పుడు, అబ్బాయి ఏం చేస్తుంటాడు వంటి ప్రశ్నలతో పదే పదే వేధించకండి. పెళ్లిని ఐశ్వర్య రాయ్‌లా అందరికీ చెప్పి హుందాగా చేసుకొంటానంటుంది.

## "చిరు" గాలి

మొదటి పేజీ కొరవ

విజయంతో దేశమంతా తమ ప్రాబల్యం పాకేటట్లు చూడాలని తపన పడుతున్న బిఎస్‌పికి రాష్ట్రంలో నాయకత్వ కొరత వుంది. దళిత వర్గాలు తమ వైపు ఆకర్షితులయ్యే అవకాశం వున్నా వారిని సమీకరించే నాయకుడు లేక అల్లాడుతున్నారు. చిరంజీవితో ఆ లోటు పూడ్చుకోవాలని వారి ప్రణాళిక. కుల పరంగా కాపునాడు ప్రమేయం వుంది. రెడ్డి, కమ్మ కులాలకు ధీటుగా తమకు ఆర్థిక, అంగబలాలున్నా రాజ్యాధికారం గగనకుసుమం అవుతుందన్నది వారిని వేధిస్తున్న వేదన. చిరంజీవి వస్తే రాజకీయ పెత్తనం తమదే అవుతుందన్నది వారి నమ్మకం. ఇతర బిసి కుల సంఘాలు కూడా ఆయన పట్ల ఆరాధనాభావం ప్రదర్శిస్తున్నాయి.

అయితే పాతికేళ్ళక్రితం ఎన్టీఆర్ ఆరంగేట్రానికి, ఇప్పటి చిరంజీవి ప్రతిపాదనకు మధ్య పోలిక లేదనడం వాస్తవం. ఆనాటి రాజకీయ పరిస్థితులు వేరు. కాంగ్రెస్ పేరు చెపితే జనానికి రోతపుట్టేది; కానీ ప్రత్యామ్నాయ పార్టీ ఏదీ లేదు. ఆ రాజకీయ అగాధాన్ని సమర్థవంతంగా పూరించాడు ఎన్టీఆర్. ఇప్పుడు కాంగ్రెస్ మీద జనంలో అంత కోపతాపాలు లేవు. కొంతమేర అభిమానం కూడా వుంది. మరొకప్రక్క ప్రత్యామ్నాయ స్థానంలో టిడిపి సుస్థిరంగా వుంది. ఎన్టీఆర్‌ను ఆనాటి జనం దేముడిగా ఆరాధించారు. పూజించారు. కులం, మతం వంటి బంధనాలు ఎన్టీఆర్‌కు ఆనాటికి లేవు. ఆ తర్వాత తన తప్పులతో తానే ఆ మురికి అంటించుకొన్నారాయన. ఇప్పుడు చిరంజీవి కంటే ఆయన కులం ముందు నడుస్తున్నది. ఆయన ప్రమేయం లేకుండానే ఆయన్ను ప్రసార సాధనాలు ఒక కులం ప్రతినిధిగా చిత్రీకరిస్తున్నాయి. కులసంఘాల నేతలు కూడా తమ స్వార్థం కోసం ఆయనకు ఆ రంగు పూస్తున్నారు. ఒక కులానికి అంటకాగుతున్నారన్న అపప్రధ ఇతర కులాలవారిని సహజంగానే దూరం చేస్తుంది. తెలుగుదేశం ఆవిర్భావం సమయంలో ఎన్నికలకు డబ్బు అవసరం పెద్దగా లేదు. తొలి జట్టు టిడిపి ఎమ్మెల్యేలలో ముప్పాతిక మంది పది పదిహేను వేలు కూడా ఖర్చు పెట్టకుండానే ఎన్నికైపోయారు. ఇప్పుడా పరిస్థితి లేదు. ఎమ్మెల్యే ఎన్నిక అంటే కోట్ల రూపాయల వ్యవహారం. వ్యాపారం అన్నా తప్పు కాదు. ఏడాదిలో ఎన్నికలు పెట్టుకొని కొత్తగా రాజకీయాలలోకి వచ్చి, అంత భారీ స్థాయిలో ధన సమీకరణ చేయడం చిరంజీవికే కాదు, ఎవరికీ వీలయ్యే పని కాదు. నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి, నాదెండ్ల భాస్కరరావు, బెజవాడ పాపిరెడ్డి వంటి సీనియర్ నేతలు తొలిరోజే ఎన్టీఆర్ ప్రక్కన నిలబడ్డారు. ఆయనకు తెలియని రాజకీయ పాఠాలు నేర్పారు. ఇప్పుడు చిరంజీవితో కలిసివచ్చే నేతలు ఎవరున్నారు?

ఎన్టీఆర్‌కు కల్సి వచ్చిన పరిస్థితులు చాలా వరకు చిరంజీవికి లభించే అవకాశం లేదు. ఎన్టీఆర్‌ను ఇబ్బంది పెట్టని సమస్యలు చాలా చిరంజీవిని చుట్టుముడుతున్నాయి. ఎన్టీఆర్ రాజకీయ ప్రవేశం ఒక ఉధృత ప్రవాహం వలె మొదలైంది. అన్ని శక్తులు ఆ ప్రవాహంలో భాగంగా కలిసిపోక తప్పలేదు. చిరంజీవిని తమ ప్రవాహంలో భాగంగా మార్చుకోవడానికి అన్ని రాజకీయశక్తులు ప్రయత్నం చేస్తున్నాయి. కాంగ్రెస్ శిథిలం కావడం, మరొక పార్టీ లేకపోవడంతో, చైతన్య రథం మీద నుంచి నేరుగా ముఖ్యమంత్రి సింహాసనం వైపు సాగిపోయాడు ఎన్టీఆర్. బలవత్తరంగా వున్న కాంగ్రెస్, టిడిపి, టిఆర్ఎస్‌లు సృష్టించే ప్రతిబంధకాలను దాటుకొని, ముళ్ల బాటలో కష్టంగా ప్రయాణం చేయాల్సిన పరిస్థితి చిరంజీవిది.

ఈ నేపథ్యంలో చిరంజీవి రాజకీయ ఆరంగేట్రం నిజంగా జరుగుతుందా లేక చివరకు తుస్సుమంటుందా అన్నది పెద్ద ప్రశ్న. ఆయన ఇంటి నుంచి బయటకు వచ్చి ఏదో ఒక ప్రకటన చేసే వరకు ఈ అయోమయం తొలగదు. అయితే ఈలోగా కాంగ్రెస్, టిడిపిలకు మాత్రం నిద్రపట్టడం లేదు. పగటి పూటే పీడ కలలు వస్తున్నాయి. చిరంజీవి రాక తమను ఎంత వరకు దెబ్బతీస్తుందో అర్థంకాక జుట్టు పీక్కుంటున్నారు వారు.



ఎయిడ్స్ వ్యాధిపై జిల్లా పరిషత్ హైస్కూళ్లలోని విద్యార్థులకు నిర్వహించిన వక్తృత్వ పోటీల్లో విజేతలకు బహుమతులు పంచుతున్న జిల్లా పరిషత్ చైర్మన్ కాకాణి గోవర్ధన్‌రెడ్డి.



కొన్ననాడ గ్రామంలో ప్రియదర్శిని మహిళా మండలి నేతృత్వంలో అనాథ వృద్ధుల ఆశ్రమాన్ని ప్రారంభించిన సందర్భంగా అనాథ వృద్ధులతో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పందిళ్లపల్లి అరుణమ్మ

## కావలి ఆర్డీఓ

6వ పేజీ కొరవ

అందనుంది. ఇటీవల ముత్తుకూరు తహశీల్దార్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సర్వేపల్లి శాసనసభ్యుడు ఆదాల ప్రభాకర్‌రెడ్డి ఈ మొత్తాన్ని అందజేయనున్నట్లు చెప్పారు. ఇదే ప్రాంతంలో పోర్టు, రైలు మార్గాల కోసం సేకరించిన సిజెఎఫ్, డికెటి భూములకు చెందిన వారికి ఎకరానికి 6.74 లక్షల వంతున 12.27 ఎకరాలకు 19 మందికి ఆ మొత్తాన్ని చెక్కు రూపంలో అందజేశారు. అల్ట్రామెగా ప్రాజెక్టు కోసం సేకరించిన భూములకు పరిహారం అందజేయడంలో జరిగిన జాప్యం కారణంగా ఎకరానికి 7.70 లక్షలు చెల్లిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదాల ప్రభాకర్‌రెడ్డి వెంట మెట్టా చంద్రశేఖర్‌రెడ్డి, సర్పంచ్ వెంకమ్మ, తహశీల్దార్ శ్రీనివాసమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## తస్లీమాబాను

7వ పేజీ కొరవ

చింది. అప్పుడు సిబిసిఐడి బృందానికి నేతృత్వం వహించిన సిఐ రాజ్‌కుమార్ విచారణలో కొద్దిమేర పురోగతి సాధించినట్లు వార్తలొచ్చాయి. ఆయన బదలీ, కేసులో కావలి ప్రముఖుల పిల్లల ప్రమేయంతో సమాధి కట్టేసారనేది కావలీయుల అనుమానం. గతంలో నెల్లూరులో వుండిన సిబిసిఐడి కార్యాలయాన్ని ప్రస్తుతం తిరుపతికి మార్చారు. వీరు రకరకాల కేసుల వత్తిడిలో తస్లీమా కేసును అటకెక్కించేశారు. ఏ కారణంతో ఈ పని చేశారో అర్థం కావడం లేదు. నెల్లూరు ఎమ్పీ, కావలి ఎమ్మెల్యేలుగా మహిళలు పనబాక లక్ష్మి, మాగుంట పార్వతమ్మ ఎన్నికై మూడేళ్లయ్యింది. కానీ ఓ సామాన్య యువతి మరణానికి కారణమైన కేసు విచారింప జేసి బాధ్యులపై చర్యలు తీసుకోను మీనమేషాలు లెక్కింపేమిటి?

## సెల్‌ఫోన్లలో చండాలం

6వ పేజీ కొరవ

కొందరు వ్యభిచారం నిర్వహించేవారు. కాలం మారడంతో వ్యభిచారిణులు మొబైల్ వ్యభిచార కేంద్రాలను కొనసాగిస్తున్నారు. దీనితో పాటు కొత్తగా సెల్‌ఫోన్‌లో బూతు చిత్రాల వాడకం విపరీతంగా పెరిగింది. నెల్లూరులో పెద్ద పెద్ద సెల్‌ఫోన్ షాపుల్లో పనిచేసిన ఇద్దరు యువకులు బెంగుళూరు, మద్రాస్‌ల నుంచి నగ్న చిత్రాలను డౌన్‌లోడ్ చేసుకొని వాటిని సెల్‌ఫోన్‌ల్లోకి పంపిస్తూ వ్యాపారం కొనసాగిస్తుండడంతో బుచ్చిరెడ్డిపాళెంలో ఎక్కడ చూసినా, చిన్న పెద్ద అని తేడాలేకుండా సెల్‌ఫోన్‌లలో బూతు బొమ్మలను లోడ్ చేసుకొనే వారే కనిపిస్తుంటారు. కొన్ని చోట్ల పదినిమిషాలకు 50 రూపాయలు తీసుకొని యువకులకు వివిధ శృంగార చిత్రాల దృశ్యాలను చూపించేవారు ఎక్కువయ్యారు. ఈ వ్యవహారానికి పోలీసులు అడ్డుకట్ట వేయాల్సి వుంది.

## ఉపాధి హామీ

6వ పేజీ కొరవ

పథకంలో ప్రజల భాగస్వామ్యం లేకుండా పోయింది. ప్రజలను భాగస్వాములను చేయకపోగా పనులను గుర్తించడంలోనూ అధికారులు చతికిలబడ్డారు. పనుల అమలును పర్యవేక్షించేందుకు నియమించిన పంచాయితీ కార్యదర్శులు, టెక్నికల్ సిబ్బంది కనీసం చుట్టపుచూపుగానైనా ఉపాధిహామీ పథకాన్ని పట్టించుకోకపోవడంతో ఉదాత్త ఆశయంతో ప్రభుత్వాలు ఏర్పాటుచేసిన పథకం వృథాగా మారింది.

## రాధికారెడ్డి

13వ పేజీ కొరవ

రైలుక్రిందపడి చనిపోయాడని తొలుత పోలీసులు ఒక అభిప్రాయానికి వచ్చారు. కానీ సంఘటనా స్థలంలో హత్యకు వినియోగించిన కత్తి దొరకలేదు. సురేంద్రరెడ్డి చంపినట్లు గట్టి ఆధారాలు లేవు. అతను రైలు క్రింద పడి చనిపోవడానికి కారణాలు తెలియడం లేదు. దీంతో పోలీసులు కాసింత లోతుగా దర్యాప్తుకు నడుంకట్టారు. త్వరలోనే రాధికారెడ్డి హత్యకు కారణాలను వెల్లడించగల మంటున్నారు నగర డిఎస్పీ పద్మనాగేశ్వరరావు. నిజంగా హంతకులను పట్టుకొంటే సంతోషమే. డబ్బులు గుంజను కేసు తారుమారు చేస్తేనే ఇబ్బందులు!

## భానుశ్రీ...

13వ పేజీ కొరవ

శ్రీని ఏకంగా స్త్రీ శిశుసంక్షేమ శాఖ రీజనల్ డైరెక్టర్‌గా పేర్కొన్నారు. గతంలో భానుశ్రీ స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆర్గనైజర్‌గానే పనిచేసారు. ఈ పదవీ కాలం ముగిసి చాలా రోజులైంది. ఇంకా ఈ విషయం జిల్లా వున్నతాధికారులకు తెలియదా?

నవంబరు 28వ తేదీ హరనాథపురంలో విద్యాశాఖ నేతృత్వంలో జరిగిన ఓరుగంటి రుక్మిణమ్మ ఎయిడెడ్ పాఠశాల ప్రారంభోత్సవ శిలాఫలకంపై జడ్పీచైర్మెన్ కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేరు లేదు. కానీ భానుశ్రీ పేరు మాత్రం వుంది. జిల్లా పరిషత్ చైర్మెన్ పేరు లేకుండా జిల్లా ప్రణాళికా కమిటీ సభ్యురాలి పేరు వుండడం మామూలు విషయమా? కానీ పెద్దమనిషి జడ్పీ చైర్మెన్ ఈ విషయంపై పల్లెత్తు మాట అనలేదు. భానుశ్రీ గారు నెల్లూరు 33వ డివిజన్ కార్పొరేటర్‌గా, జిల్లా ప్రణాళికా కమిటీ సభ్యురాలిగా వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వాధికారులే అది మరచి ఆమెను మూడు జిల్లాలకు సంబంధించిన స్త్రీ శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ చేయడం విడ్డూరం. జిల్లా అధికారులు మరీ ఇంతగా దిగజారితే ఎలా?

## భూగర్భ జలశాఖ

11వ పేజీ కొరవ

తాగునీరు రాక ఆయా గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న సంఘటనలు గ్రామాలలో జరుగుతూనే వుంటున్నాయి. మళ్లీ మళ్లీ అవే బోర్లకు మరమ్మత్తులు కలిసి రావడంతో ఈ శాఖ అధికారులకు కాసుల పంట పండుతున్నది.

ఇటు రైతుల నుంచే కాకుండా అటు ప్రభుత్వ ధనాన్ని కూడా భూగర్భ జల శాఖ అధికారులు స్వాహా చేసేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా వున్నతాధికారులు భూగర్భ జలశాఖ పనితీరును పరిశీలించి, అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్న అధికారులు, సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం వుంది.

## సినిమా సమీక్ష

11వ పేజీ కొరవ

చేసిన జీవ సమాధిలో నుంచి మైసమ్మ బయటకు వచ్చి, ఒక కత్తి చేతబట్టి పదుల సంఖ్యలో రౌడీలను చంపి అడ్డుకోవడంతో సినిమా ముగుస్తుంది.

మైసమ్మగా ముమైత్‌ఖాన్ నటన ఏడ్చినట్లుంది. ఆమె ప్రియునిగా ఇన్స్పెక్టర్ స్వామి పాత్రలో ఈటీవిలో 'యాహూ' కార్యక్రమ నిర్వాహకుడు ప్రభాకర్ రాణించాడు. సాయాజీషిండే విలనీయం బఫూన్ మాదిరి వుంది. ఆయనకు సంగీత దర్శకుడు రాజ్ జత కలిసాడు. ఎంఎస్ నారాయణ, మల్లికార్జునరావుల కామెడీ ట్రాక్ పరవాలేదు. ముమైత్‌ఖాన్ మెయిన్ రోల్ పోషణమాని ఐటెంగర్ల్‌గానే కొనసాగితే ఆమె కెరీర్ బాగుంటుంది. మైసమ్మ లాంటి చిత్రాల్లో నటించడం మొదలెడితే ఆమెను అవి అధః పాతాళానికి తొక్కేస్తాయి.

నెల్లూరు ఎమ్మెల్యే సిఫార్సుతో...

# కార్పొరేటర్లకు మంచి వరద భోజనం!

శవాలమీద చిల్లర ఏరుకునే దగుల్బాజీలు రాజకీయ పెత్తనానికి వస్తే ఏమవుతుందో వరద సహాయ పంపిణీతో బాగా అర్థమైంది. కళేబరం మీద పడి పీక్కునితినే రాబందుల కంటే క్రూరంగా పేదల నోటి వద్ద కూడు కొల్లగొట్టడానికి పోటీలు పడ్డారు రాజ


వరద సాయం అందలేదంటూ నెల్లూరు ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న బాధితులు.

కీయ వాదులు. సంక్రాంతి కళ్యాణ్ అనే కాంగ్రెస్ కార్పొరేటర్‌కు 40 దొంగ పేర్లు వ్రాసి, డబ్బిచ్చినా చాలలేదని సతాయిస్తున్నాడని నెల్లూరు ఎమ్మెల్యే ఆనం వివేకానందరెడ్డి వాపోయిన తీరు గత వారం చదివే వుంటారు పాఠకులు. ఆ వార్త చూసి నెల్లూరు నగరం మొత్తం నుంచి కార్పొరేటర్ల వరద దోపిడీ ఫిర్యాదులు మా కార్యాలయానికి వెల్లువెత్తుతున్నాయి.

వరదలు, తుఫాన్లు వంటివి వచ్చినప్పుడు రెవిన్యూ అధికారులు ఆయా ప్రాంతాలకు వెళ్ళి, బాధితులను గుర్తించి, జాబితాలు తయారుచేసి, సహాయం పంపిణీ చేయడం సాంప్రదాయం. కానీ ఈ సారి అది జరగలేదు. ఎమ్మెల్యే ఆనం వివేకానందరెడ్డి తన ఇంట్లో కూర్చుని, తనకిష్టులైన కార్పొరేటర్లను ప్రక్కన పెట్టుకొని, వారు చెప్పిన పేర్లతో జాబితాలు తయారు చేశారు. ఆయన మాట కాదనే ధైర్యం ఏ అధికారికీ లేదన్నది జగద్విదితం. ఎమ్మెల్యే అధికారాన్ని అడ్డం పెట్టుకొని కార్పొరేటర్లు చెలరేగి పోయారు. దెబ్బ తిన్న ఇళ్ళ ప్రాతిపదిక పెల్లుబుక పోయింది. తమ మాట వింటారు అనుకునే వారి పేర్లు మాత్రమే వ్రాశారు. అదైనా పూర్తిగా ఇచ్చి వుంటే, పేచీ వుండేది కాదు. ఎవరైనా పేదలే కాబట్టి ఫర్వాలేదని సర్దుకుపోయి వుండవచ్చు. కానీ, దాదాపుగా అందరు కార్పొరేటర్లూ చేతివాటం ప్రదర్శించారు. తెలుగుదేశానికి చెందిన ఇద్దరు కార్పొరేటర్లు ఎమ్మెల్యే కరుణా కటాక్షవీక్షణలు పొంది, పెద్ద జాబితా మీద ఆయన ఆమోదముద్ర వేయించుకొని, ఆ సొమ్ము మాత్రం తామే పట్టుకపోయి, కోటమిట్టలో 50 లక్షల రూపాయల విలువచేసే ఇళ్ళ స్థలం కొనుక్కున్నారట. వారిద్దరి డివిజన్లలో ఒక్క బాధితుడికి కూడా పరిహారం అందలేదని గగ్గోలుగా వుంది.

తనవారు అనుకున్న కార్పొరేటర్లకు ఎమ్మెల్యేగారే దొంగ పేర్లు వ్రాసి, వారు కోరిన సొమ్ము చేతికందేలా చూసారు. అంత అవకాశం లేని వారు,

**నెల్లూరు నగరంలో వరదతాకిడి తగిలింది ఐదారు డివిజన్లలోనే. కాని 44 డివిజన్లలో వరదసాయం పంపిణీకి ఎమ్మెల్యే లిస్టులు తయారు చేయించారు. తన మనసునచ్చిన కార్పొరేటర్లు ఇష్టమొచ్చినన్ని పేర్లు వ్రాసుకొనే స్వేచ్ఛనిచ్చి కోట్లాది రూపాయల వరద పరిహారాన్ని వారు దోచుకొనే వీలు కల్పించారు. ఈ సాయంలో ప్రజలకు అంతిమంగా మిగిలింది ఆవేదనే.**

పేదలకిచ్చే సొమ్ములో చిలక కొట్టుడుకు పాల్పడ్డారు. కొందరు వెయ్యి రూపాయలు తమ కమీషన్‌గా దండుకొని, తతిమా మొత్తం బాధితుల చేతిలో పెడితే; మరికొందరు బాధితులకు వెయ్యి, రెండు వేలు మాత్రం ఇచ్చి, మిగిలిన మొత్తమంతా హాంఫట్ అని ఆరగించి వేశారు. ఈ దోపిడీ ఒక్క కాంగ్రెస్‌కు పరిమితం కాలేదు. టిడిపి, సిపిఎం, బిజెపి కార్పొరేటర్లు కూడా తిలాపాపం తలా కొంచెం అన్నట్లు పంచుకున్నారు. రెవిన్యూ అధికారుల సర్వే ప్రకారం నెల్లూరులోని ఐదారు డివిజన్లలో మాత్రమే వరద ప్రభావం కనిపించింది. కానీ ఎమ్మెల్యే వత్తిడి తట్టుకోలేక 44 డివిజన్లలో వరద సహాయం పంపిణీ చేయక తప్పలేదు అధికారులకి. దాన్ని బట్టే అర్థం చేసుకోవచ్చు ఈ పంపిణీలో గోల్మాల్ ఏ స్థాయిలో నడిచిందో.

నీటి తడి కూడా తగలని ఇళ్లకు, కార్పొరేటర్ల పలుకుబడితో వరద సహాయం అందడంతో మాకెందుకు ఇవ్వరని తతిమా జనం నిలదీస్తున్నారు. మా దగ్గర నాలుగువేలు, ఆరు వేలకు సంతకాలు తీసుకొని, చేతిలో మాత్రం వెయ్యి, రెండు వేలు పెట్టారని సహాయం తీసుకున్న వారు కూడా గగ్గోలు పెడుతున్నారు. ఏ ఉన్నతాధికారి అయినా చిన్నపాటి విచారణ జరిపితే చాలు, అందరి జాతకాలూ బయటపడి పోతాయి.

## లెక్కలకూ లంచం!

వరద సహాయం పంపిణీ లెక్కలు సరిచూసి సంతకం పెట్టడానికి ప్రతి తహశీల్దారూ యాభైవేల లెక్కన లంచం ఇవ్వాలని నెల్లూరు, కావలి ఆర్డీఓలు వత్తిడి చేస్తున్నారట. కొందరు తహశీల్దార్‌లు కాంగ్రెస్ నేతలతో కుమ్మక్కై వరద సహాయం పంపిణీలో వాటాలు పొందినట్లు రుజువుకావడంతో, మీరంత తిన్నప్పుడు మాకు ఇంత మాత్రం కూడా ఇవ్వకుంటే ఎట్లా అని గద్దిస్తున్నారట ఆర్డీఓలు ఇద్దరూ. అయితే తిన్న వాడు, తినని వాడు ఒకే లెక్కన లంచం ఇవ్వక తప్పక పోవడంతో తహశీల్దార్‌లు లబోదిబో మంటున్నారు.


నెల్లూరులో వరద సాయం పంపిణీలో గందరగోళంపై ప్రత్యేక అధికారి ధర్మయ్యకు వినతిపత్రం ఇస్తున్న డివైఎఫ్ఐ నాయకులు శ్రీధర్, శ్రీనివాసులు.




Edited, Printed and Published by N. Dolendra Prasad. Ph: 091-861-2327354, Offset Printing at Zaminryot Press, Nellore.